పెన్ పవర్
ప్రకాశం



## మైనర్ బాలికపై అత్యాచార సంఘటనపై

# వెలుగు చూస్తున్న పచ్చి నిజాలు??

**ఉద్దేశపూర్వకంగానే మైనర్ బాలికను కానే చంద్రశేఖర్కు అప్పగించిన కుమారి??**

**మైనర్ బాలికకు మద్యం తాగించి ఇద్దరు యువకులు అత్యాచారం చేసినట్లుగా అభియోగాలు?**

**తాటిచెర్ల మోటు లో హోటల్ నిర్వహిస్తున్న కానే చంద్రశేఖర్.**

**ప్రధాన నిందితుడు చంద్రశేఖర్ తోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు.**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 29.**

మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లు నమోదైన కేసుకు సంబంధించి అనేక పచ్చి నిజాలు వెలుగు చూస్తున్నాయి. తాటిచెర్ల మోటు గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు, వైయస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం చెన్నుపల్లె గ్రామానికి చెందిన కానే చంద్రశేఖర్ అనే యువకుడు కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని తాటిచెర్ల మోటు లో గత కొంతకాలంగా పునీత్ అనే పేరుతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నిర్వహిస్తున్నాడు. కాగా గిద్దలూరు కు చెందిన కలపాటి స్రవంతి కూతురు( 11) ను స్రవంతి సమీప బంధువైన కుమారి మాయ మాటలు చెప్పి ఆ బాలికను ఈనెల 26వ తేదీ తన వెంట తీసుకెళ్లి తాటిచెర్ల మోటు లో హోటల్ నిర్వహిస్తున్న కానే చంద్రశేఖర్ కు అప్పగించింది. కానే చంద్రశేఖర్ కు కుమారికి వివాహేతర సంబంధం ఉన్నట్లుగా గ్రామస్తుల ద్వారా తెలిసింది. కానే చంద్రశేఖర్ అతని మిత్రుడు బాలుడుతో కలసి కుమారి వదిలిపెట్టి వెళ్లిన మైనర్ బాలికకు 27వ తేదీ రాత్రి మద్యం తాగించి మత్తులో ఉన్న మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లుగా గ్రామస్తులు చెబుతుండగా, మైనర్ బాలిక తల్లి కూడా పోలీసులకి ఇచ్చిన ఫిర్యాదులో ఇదే విషయాన్ని వివరిస్తూ అనుమానాలు వ్యక్తం చేసింది .తన కూతురు తాటిచెర్ల మోటు లోని కానే చంద్రశేఖర్ నిర్వహిస్తున్న హోటల్లో ఉన్నట్లుగా పక్కా సమాచారం అందుకున్న స్రవంతి ఈనెల 27వ తేదీ హోటల్ వద్దకు వెళ్లి తన కూతురిని తనకు అప్పగించాలని కోరింది. ఆ సందర్భంగా చంద్రశేఖర్ కు, స్రవంతికి మధ్య వాగ్వివాదం జరిగింది .అనంతరం తన కూతురు అత్యాచారాన్ని గురైనట్లుగా భావించిన స్రవంతి కొమరోలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కొమరోలు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి సమాచారాన్ని మార్కాపురం డి.ఎస్.పి, గిద్దలూరు సిఐకు తెలియజేశారు. ఆ మేరకు ఈనెల 28వ తేదీ మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు, గిద్దలూరు సిఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు సంఘటన చేరుకొని హోటల్ ను పరిశీలించారు. అంతేకాక మైనర్ బాలిక అత్యాచారాన్ని గురైనట్లుగా సమాచారం అందడంతో మార్కాపురం నుంచి క్లూస్ టీం బృందాన్ని పిలిపించి హోటల్ లోపలి గదులను, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయించారు. సందర్భంగా క్లూస్ టీమ్ బృందం పలు ఆసక్తికర ఆధారాలు సేకరించినట్లుగా తెలిసింది. తన కూతురు అత్యాచారానికి గురైనట్లుగా స్రవంతి ఫిర్యాదు చేయడంతో ఆ బాలికను పోలీసులు వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆ కేసులోని ప్రధాన నిందితుడు కానే చంద్రశేఖర్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయగా, మైనర్ బాలికపై అత్యాచారం చేయుటకు చంద్రశేఖర్ కు సహకరించిన కుమారి తో పాటు బాలుడు అనే మరో యువకుడు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పోలీసులు నమోదు చేశారు. మైనర్ బాలికకు సంబంధించిన మెడికల్ రిపోర్టు అందిన వెంటనే మెడికల్ రిపోర్టు ఆధారంగా కేసు దర్యాప్తు ముమ్మరం చేసి ఆ కేసులోని నిధులకు కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటామని కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు. బ్రతుకుతెరువు కోసం పొరుగు జిల్లా నుంచి తన గ్రామానికి వచ్చి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పెట్టుకుని జీవిస్తూ, సభ్య సమాజం సిగ్గుపడే విధంగా నేరం చేసిన చంద్రశేఖర్ తమ గ్రామానికి కలగం తెచ్చి పెట్టాడని అంటూ తాటిచెర్ల మోటు గ్రామస్తులు చంద్రశేఖర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చంద్రశేఖర్కు చెందిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను కూల్చివేయటాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేట వదలని పెద్దపులి

**వరుసగా ఆవులమందపై దాడులు మూడు ఆవులు మృత్యు వాత**

**భయం భయంతో బిక్కు బిక్కుమంటున్న గిరిజనులు**

**పులి నుండి రక్షణ కల్పించాలని వేడుకొలు**







**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జూన్29**

మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలోగల పాలుట్ల సమీప ప్రాంతంలో పెద్దపులి ఆవులమందలపై వరుసదాడులు చేస్తూ తన వేట కొనసాగిస్తూనేవుంది. నల్లమలలోని దట్టమైన లోతట్టు అటవీప్రాంతంలో సంచరించే పెద్దపులి, గత వారం రోజులనుండి పాలుట్ల గిరిజన గూడెం దగ్గరకు వచ్చి ఆవులను చంపుతుండటంతో, ఎప్పుడు ఏ సమయంలో మనుషుల ప్రాణాలు తీసుకుంటుందోనని ప్రజలు భయం భయంతో బిక్కు బిక్కుమంటున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఓ ఆవులమందపై దాడి చేయగా ఆవులు, రైతులు కేకలు వేయడంతో పులి అడవిలోకి పారిపోయింది.శనివారం రాత్రి మరల పాలుట్లలోని నానిక్ నాయక్ అనే రైతుకు చెందిన ఆవులమందపై దాడి చేసి రెండు ఆవులను చంపి వేసిందని, దీంతోరెండు లక్షలు ఆర్థిక నష్టం జరిగిందని రైతు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు.కొన్నిరోజులనుండి పులి సంచారం భయాందోళన కలిగిస్తుందని, ప్రజలను, పశువులను పులి బారినుండి కాపాడాలని అటవీశాఖ అధికారులను వేడుకుంటున్నారు.

**చర్యలు తీసుకుంటాం...:** పాలుట్ల అటవీప్రాంత సమీపంలో ఆవులను చంపిన సంఘటనపై విచారణ చేపట్టమని, సి సి కెమెరాలను పరిశీలించగా పెద్దపులిగా నిర్ధారించామని, పులి గ్రామాలలోకి రాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలన్న విషయం పై దృష్టి సారించమని అటవీశాఖ అధికారులు తెలిపారు.

# కదిలి వచ్చిన కరేడు

- ఇండోసోలార్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రామచంద్రయాదవ్ పోరాటం
- రామచంద్రయాదవ్ పిలుపుతో రోడ్ల మీదకు వచ్చిన వేలాది మంది రైతులు
- అడుగడుగునా పోలీసుల ఆంక్షలు
- రామచంద్రయాదవ్ కరేడుకు రాకుండా అడ్డుకునేందుకు విఫలయత్నాలు
- సముద్ర మార్గం గుండా కరేడుకు చేరుకొని జాతీయ రహదారి దిగ్బంధంలో పాల్గొన్న రామచంద్రయాదవ్
- రామచంద్రయాదవ్ కు రక్షణ వలయంగా నిలిచిన రైతులు
- ప్రాజెక్టు రద్దుకు సిఫార్సు చేస్తామని సబ్ కలెక్టర్ హామీ
- ప్రభుత్వ హామీతో ఆందోళనను విరమించిన రామచంద్ర యాదవ్
- మాట తప్పితే ఈసారి ఉద్యమం ఊహించ లేనంత స్థితిలో ఉంటుందని హెచ్చరిక













**కందుకూరు పెన్ పవర్, జూన్ 29**

అడుగడుగునా పోలీసుల ఆంక్షలు...అరెస్టు చేస్తామంటూ హెచ్చరికలు... రామచంద్రయాదవ్ కు నోటీసులు... గ్రామ పెద్దలకు బెదిరింపులు. అయినా పోరాటం ఆగలేదు. ఊరు ఊరంతా కదిలింది. పోలీసుల ఆంక్షలను చేధించుకుంటూ... తమకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి నినదిస్తూ... రామచంద్రయాదవ్ అడుగులో అడుగయ్యారు వేలాది మంది రైతులు. ప్రభుత్వం పచ్చని పొలాలను లాగేసుకుంటుంటే... అండగా ఉండి ప్రశ్నించాల్సిన ప్రతి పక్షం పట్టించుకోకపోతే... ఆ రైతులకు ఆపన్నహస్తంగా నిలిచింది బిసివై పార్టీ. పచ్చని పొలాలను కాపాడుతానని, రైతులకు అండగా ఉంటానని రామచంద్రయాదవ్ మాట ఇవ్వడంతో ఎంతో మంది రైతులు సంతోషించారు. జాతీయ రహదారిని దిగ్బందించి నిరసన సెగలు ప్రభుత్వానికి తగిలేలా చేసేందుకు రైతులంతా ఏకమయ్యారు. రామచంద్రయాదవ్ వస్తున్నాడని తెలిసి వందలాది మంది పోలీసులు ఆయన్ని నిలువరించేందుకు ప్రయత్నాలు చేశారు. ఆదివారం కందుకూరు నియోజకవర్గంలోని కరేడులో ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. కరేడు గ్రామంలో ఇండోసోలార్ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం 8300 ఎకరాల భూములను బలవంతంగా సేకరిస్తోంది. దీంతో గత కొంత కాలంగా ఆ గ్రామస్తులు, రైతులు ఆందోళనలు చేస్తున్నారు. దీంతో ఇటీవల బిసివై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ కరేడు గ్రామంలో పర్యటించారు. అక్కడున్న గ్రామస్తులతో మాట్లాడారు. ఒక సోలార్ ప్రాజెక్ట్ కోసం పచ్చని పొలాలను బలవంతంగా లాక్కోవడాన్ని ఆయన ఖండించారు. గ్రామస్తులకు మద్దతు ప్రకటించారు. అయితే ఆదివారం గ్రామస్తులు, రైతులు ఇండో సోలార్ ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా జాతీయ రహదారిని దిగ్బంధించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమానికి బిసివై పార్టీ మద్దతు పలికింది. జాతీయ రహదారి దిగ్బంధం కార్యక్రమంలో రైతులతో కలిసి పాల్గొంటానని రామచంద్రయాదవ్ కూడా ప్రకటించారు. దీంతో ఆదివారం కరేడు గ్రామంలో భారీగా పోలీసులు మోహరించారు. ముందు రోజు రాత్రే గ్రామస్తులకు, గ్రామ పెద్దలకు నోటీసులు ఇచ్చారూ. విజయవాడలో ఉన్న రామచంద్రయాదవ్ కు కూడా నోటీసులు ఇచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే గ్రామస్తులు, రైతులు ఉదయం పోలీసుల ఆంక్షలను చేదించుకుంటూ తమ సమస్య పరిష్కారం కోసం ముందడుగు వేశారు.

**జాతీయ రహదారిపై పోలీసులు... సముద్ర మార్గం గుండా కరేడుకు రామచంద్ర యాదవ్...**

రామచంద్రయాదవ్ వస్తున్నాడని తెలుసుకున్న పోలీసులు... కరేడు గ్రామంలో భారీగా మోహరించారు. దాదాపు 200 మందికి పైగా పోలీసులు గ్రామంలో ఆంక్షలు విధించారు. రామచంద్రయాదవ్ వస్తే జాతీయ రహదారి మీదే అడ్డుకోవాలని, గ్రామంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. అయితే ముందే విషయం తెలుసుకున్న రామచంద్ర యాదవ్... బోటులో సముద్రం గుండా ప్రయాణించి కరేడు గ్రామానికి చేరుకున్నారు. రైతులతో కలిసి దాదాపు మూడు కిలోమీటర్ల మేర కాలినడకన జాతీయ రహదారి దిగ్బందానికి బయలు దేరారు. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు మధ్యలోనే రామచంద్ర యాదవ్ ను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. రైతులు, మహిళలను అడ్డుకున్నారు. అయినా తమ నిరసనను శాంతియుతంగా తెలియజేస్తామని రామచంద్ర యాదవ్ కరాఖండీగా పోలీసులకు చెప్పుకొచ్చారు. దాదాపు గంటన్నర పాటు పోలీసులు అడ్డుకున్నా... కాలికి చెప్పులు కూడా లేకపోయినా మండు టెండలో అలాగే నిలబడి నిరసన వ్యక్తం చేశారు. రైతులు అడుగు ముందుకేసి పోలీసుల ఆంక్షలను చేధించుకుంటూ రామచంద్రయాదవ్ తో కలిసి జాతీయ రహదారిని దిగ్బందించారు.

**సబ్ కలెక్టర్ హామీ... మాట తప్పితే ఉద్యమం ఉదృతం..:** ఇండో సోలార్ ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న రామచంద్ర యాదవ్ తో సబ్ కలెక్టర్ మాట్లాడారు. ఆందోళన విరమించాలని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. రైతుల భూములను బలవంతంగా లాక్కోమని హామీ ఇస్తేనే నిరసన విరమిస్తామని రామచంద్రయాదవ్ తెగేసి చెప్పారు. దీంతో సబ్ కలెక్టర్ పై స్థాయి అధికారులతో మాట్లాడి... భూములను బలవంతంగా తీసుకోమని, ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని ప్రభుత్వం ద్రుష్టికి తీసుకువచ్చి ప్రాజెక్టును రద్దు చేసేందుకు సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రామచంద్రయాదవ్ నిరసనను విరమించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల పచ్చని పొలాలను ఓ ప్రాజెక్ట్ కోసం లాక్కోవడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం ప్రజల హక్కని, ఆ హక్కును కూడా కాలరాయాలని చూడటం దారుణమన్నారు. పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించడాన్ని ఆయన తప్పుబట్టారు. సబ్ కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్ట్ ను రద్దు చేయకపోతే ఆందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈసారి పోరాటం మహోద్యమంలా సాగుతుందన్నారు. ఎన్ని ఆంక్షలు విధించినా చెప్పిన మాట కోసం... రైతులు పడుతున్న కష్టాలకు పరిష్కారం చూపడం కోసం వచ్చిన రామచంద్రయాదవ్ కు కరేడు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగస్టు 9,10 తేదీలలో గిద్దలూరులో జరుగుతున్న జెవివి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి!

## జెవివి రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 29**

ఆగస్టు 9,10 తేదీలలో జనవిజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా 18వ మహాసభలు గిద్దలూరులో నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు పి.స్వరూప రెడ్డి తెలిపారు. ఆదివారం గిద్దలూరు లోని స్ప్రింగ్ బోర్డ్ హైస్కూల్లో జెవివి జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మండ్లా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ సమాజ ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తున్నదని అన్నారు. మూఢ నమ్మకాలు నిరోధించేందుకు, ప్రజలలో సైన్సు,శాస్త్రీయ దృక్పథాన్ని వ్యాప్తి చేయడం ద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న జెవివి జిల్లా మహాసభల విజయవంతం చేసేందుకు ఉద్యోగులు,ఉపాధ్యాయులు, విద్యావంతులు తగు సహాయ, సహకారాలు అందించాలనీ స్వరూప రెడ్డి కోరారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జయప్రకాశ్ మాట్లాడుతూ యుద్ధాలు వద్దనీ, ప్రపంచ శాంతి కోసం,పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం, మానవ విలువలు, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింప చేసేందుకు జెవివి కృషి చేస్తున్నదని అన్నారు. తెలుగు ప్రజలు హేతుబద్ధంగా ఆలోచించాలనీ, మెరుగైన జీవన ప్రమాణాలతో జీవించాలని గత 38 సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేదిక అవిరళ కృషి జరుపుతున్నదని, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అనేక మంది సైంటిస్టులు ,వైద్యులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు , విధ్యార్థులు , యువకులు , మహిళలు,మద్యతరగతి మేధావులు, వృత్తి నిపుణులు దాదాపు 30 వేలకు పైగా సభ్యులున్న అతి పెద్ద సైన్స్ ప్రచార సంస్థ 'జనవిజ్ఞాన వేదిక' అని జయప్రకాష్ అన్నారు. ఈ మహాసభలలో జిల్లా సైన్స్ ఉద్యమాన్ని, నిర్మాణాన్ని సమీక్షించుకుని, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందనీ జయప్రకాష్ తెలిపారు.జెవివి ఉపాధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్,యు.వెంకట్రావులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో తార్కిక ఆలోచన రేకెత్తించేందుకు, పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు.. అవగాహన తరగతులు,చెకుముకి సైన్స్ సంబరాలు, సమ్మర్ క్యాంపులు, చెకుముకి సైన్స్ మాసపత్రిక ద్వారా గత నాలుగు దశాబ్దాలుగా జనవిజ్ఞాన వేదిక నిర్మాణాత్మక కృషి చేస్తోందని అన్నారు. అనంతరం ఈ సమావేశంలో జెవివి జిల్లా మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెడ్.రమణయ్య, ఏ. విశ్వరూపం, ఎస్.ఎం.డి రఫీ,జి.శ్రీనివాసరెడ్డి, జె.శేఖర్, డి.బాలు నాయక్, గిద్దలూరు డివిజన్ మండలాల నాయకులు ఎ.మల్లికార్జున రావు,యం.తిరుపతిరెడ ఎ.అల్లూరయ్య, వి.శ్రీనివాసులు, గోపాల్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో మంకీ బాత్‌ను వీక్షించిన బిజెపి నాయకురాలు విజయలక్ష్మి





**పొదిలి, పెన్ పవర్, జూన్ 29**

పొదిలిలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మంకీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకురాలు బెల్లంకొండ విజయలక్ష్మి వీక్షించారు ఆదివారం నాడు పట్టణంలోని బెల్లంకొండ నగర్ లో గల మండల బిజెపి కార్యాలయంలో ఆమె నరేంద్ర మోడీ నిర్వహించిన మంకీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ భారతదేశ అన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆశలు ఆశయాలు అందరికీ ఆచరణీయమన్నారు నరేంద్ర మోడీ లాంటి మహోన్నత వ్యక్తి నాయకత్వంలో భారతదేశం ప్రపంచ పటంలో వెలిగిపోతుందని ఆమె ఉద్ఘాటించారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధ మహేష్ తో పాటు బిజెపి కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పొదిలిలో పోలీసుల విస్తృత తనిఖీలు





**పొదిలి, పెన్ పవర్, జూన్ 29**

పొదిలిలో ఆదివారం నాడు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు పట్టణ శివారులోని టైలర్స్ కాలనీలో దర్శి డివైఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ జరిగింది ఈ సందర్భంగా పోలీసులు టైలర్స్ కాలనీ లో విస్తృతంగా తనిఖీలు జరిపి, సరైన పత్రాలు లేని 37 మోటార్ సైకిళ్ళు, రెండు ఆటోలు, ఒక కారును స్వాధీనపరచుకొని స్టేషన్ కు తరలించారు ఈ కార్యక్రమంలో పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన తదితరులు పాల్గొన్నారు.

## విద్య ,ఐ టి శాఖ మంత్రి నారా లోకేష్ కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 29**

మంగళగిరిలోని తెదేపా, కేంద్ర కార్యాలయంలో జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సమావేశం అనంతరం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలిశారు. ఈసందర్భంగా గిద్దలూరు అభివృద్ధి కి సంభందించి పలు అంశాలపై మాట్లాడారు. సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి లోకేష సాను కులంగా స్పందించినట్లు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు.



## మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై సమ్మె.

### దొనకొండలో సిఐటియు ప్రచార సామాగ్రి ఆవిష్కరణ.



**దొనకొండ జూన్ 29 పెన్ పవర్**

మండల కేంద్రం లో మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న దేశవ్యాప్త సమ్మె చేస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు తెలిపారు. ఈరోజు దొనకొండ యుటిఎఫ్ భవనంలో సమ్మె ప్రచార సామాగ్రిని ఆవిష్కరించి మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల లో దేశంలో అసమానతలు బాగా పెరిగాయని కార్పొరేట్ సంపద రెట్టింపు అయిందని. కార్మికులు,రైతులు, ఉద్యోగులు, కూలీలు, నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో అప్పుల పాలవుతున్నారని విమర్శించారు. ప్రైవేటీకరణ విధానాల వల్ల ప్రజలకు ఉపాధి లేకుండా పోతుందని ప్రజల ఆస్తులను కారు చవుకగా మోడీ ప్రభుత్వం అమ్ముతున్నారని తెలిపారు. కనీస వేతనాల చట్టం, ఎనిమిది గంటల పని విధానము, సమ్మె హక్కు, పిఎఫ్, పారిశ్రామిక వివాదాల చట్టము, తదితర హక్కులు కార్మికులు పోరాడి సాధించుకున్నారని ఆ హక్కులను మోడీ ప్రభుత్వం రద్దుచేసి కార్మికులకు అన్యాయం చేస్తున్నాదని.దీనికి తెలుగుదేశం, వైసిపి, జనసేన పార్టీలు వైసీపీ జనసేన పార్టీలు వంత పాడుతున్నాయని విమర్శించారు. ఈ మోడీ ప్రజా వ్యతిరేక విధానాల పై జులై 9న జరిగే సమ్మెలో అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, సివిల్ సప్లై ముఠా, పంచాయితీ, వి ఏ ఓ, ఆటో, బిల్డింగ్ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఎల్ఐసి, పోస్టల్, టెలికాము, బ్యాంకు ఉద్యోగులు, తదితర కార్మిక ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయుటకు దొనకొండ మండలంలో కరపత్రాలు, పోస్టర్స్, స్టిక్కర్స్, బుక్ లైట్స్, జనరల్ బాడీ సమావేశాలు, గ్రూప్ మీటింగ్స్,. ప్రచారం సిఐటియు చేస్తున్నదని వారు తెలిపారు. ఈ ఆవిష్కరణలో దొనకొండ మండల సిఐటియు కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కుందుర్తి చిన్న నరసింహులు, కర్ణ హనుమయ్య, కోలా కిరణ్ కుమార్, కర్ణ వెంకటకృష్ణ, కొమరగిరి శ్రీను, మేళం సంతోష్ కుమార్, చిరుపల్లి నాగార్జున, కొండా ఏసుదాసు, తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల పండుగ ఉత్సవాలకు 20,000/- ఆర్థిక సహాయం షేక్షావలి

### ఎంతోమందికి స్ఫూర్తి దాయకం



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూన్ 29**

మండల కేంద్రంలోని సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం మార్కాపురం రాజీవ్ నగర్‌లోని పీర్ల చావిడిలో జరగనున్న మొహరం ఉత్సవాల సందర్భంగా సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు, యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్సీపీ టీయూసీ అధ్యక్షుడు షేక్ షేక్షావలి రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం జులై 4 నుండి 7వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ముజావర్లు మహబూబ్ బాషా, నబి రసూల్ లు షేక్షావలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ, దేవుని కార్యక్రమాలకు నా వంతు సేవ ఎప్పటికీ ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీర్ల చావిడి నిర్వాహకులు ఖాదర్ భాష, చలపతి, వాసు, కాసిం, కాసిం సాహెబ్, రసూల్, శివ, ఆటో సాయి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులోని నిందితుని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కూల్చివేత

### తాటిచెర్ల మోటు లో హోటల్ నిర్వహిస్తున్న ప్రధాన నిందితుడు కానే చంద్రశేఖర్.

### శనివారం అర్ధరాత్రి చంద్రశేఖర్ హోటల్ ను కూల్చివేసిన గుర్తు తెలియని వ్యక్తులు.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 29.**

మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్న కానే చంద్రశేఖర్ కు చెందిన పునీత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి కూలగొట్టిన సంఘటన కొమరోలు మండలం తాటిచెర్ల మోటు గ్రామంలో జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు, వైయస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం చెన్నుపల్లె గ్రామానికి చెందిన కానే చంద్రశేఖర్ అనే యువకుడు కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని తాటిచెర్ల మోటు లో గత కొంతకాలంగా పునీత్ అనే పేరుతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నిర్వహిస్తున్నాడు. కాగా గిద్దలూరు కు చెందిన కలపాటి స్రవంతి కూతురు( 11) ను స్రవంతి సమీప బంధువైన కుమారి మాయ మాటలు చెప్పి ఆ బాలికను ఈనెల 26వ తేదీ తన వెంట తీసుకెళ్లి తాటిచెర్ల మోటు లో హోటల్ నిర్వహిస్తున్న కానే చంద్రశేఖర్ కు అప్పగించింది. కానే చంద్రశేఖర్ కు కుమారికి వివాహేతర సంబంధం ఉన్నట్లుగా గ్రామస్తుల ద్వారా తెలిసింది. కానే చంద్రశేఖర్ అతని మిత్రుడు బాలుడుతో కలసి కుమారి వదిలిపెట్టి వెళ్లిన మైనర్ బాలికకు 27వ తేదీ రాత్రి మద్యం తాగించి మత్తులో ఉన్న మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా మైనర్ బాలికపై అత్యాచారం జరిపినట్లుగా అభియోగాలు ఎదుర్కొంటున్న కానే చంద్రశేఖర్ కు సంబంధించిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కూలగొట్టారని తాటిచెర్ల మోటు గ్రామస్తులు తెలిపారు. మైనర్ బాలికపై అత్యాచారం జరపడాన్ని జీర్ణించుకోలేక తీవ్ర ఆవేశం , ఆగ్రహాన్ని గురైన మైనర్ బాలిక బంధువులు మరికొందరు కలసి హోటల్ ను కూల్చివేసి ఉంటారని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. బ్రతుకుతెరువు కోసం పొరుగు జిల్లా నుంచి తన గ్రామానికి వచ్చి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పెట్టుకుని జీవిస్తూ, సభ్య సమాజం సిగ్గుపడే విధంగా మైనర్ బాలికపై అత్యాచారం చేసిన చంద్రశేఖర్ తమ గ్రామానికి కలంకం తెచ్చి పెట్టాడని అంటూ తాటిచెర్ల మోటు గ్రామస్తులు చంద్రశేఖర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక అతని హోటల్ ను కూల్చివేయటాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కార్మికుల హక్కుల కోసం సమ్మె

### దొనకొండ సివిల్ సప్లై కార్మికుల సమ్మె నోటీసు.



**దొనకొండ జూన్ 29 పెన్ పవర్**

మండల కేంద్రం లోకార్మికుల హక్కుల కోసమే జూలై 9న సమ్మె జరుగుతుంద నీ సిఐటియు దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య అన్నారు. ఈరోజు దొనకొండ సివిల్ సప్లై సమ్మె నోటీసులు సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి. నాలుగు కోడ్ బిల్లులను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తేవటం జరిగిందని ఆయన విమర్శించారు. అందులో భాగంగా 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలకు పెంచడము కార్మికులు ఈ పనిగంటలకు పెంపుకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నారు అనితెలిపారు. ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. మరణించిన వారికి పది లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ఈ ఎస్ ఐ పథకం అమలు చేయాలని అంజయ్య డిమాండ్ చేశారు. సివిల్ సప్లై ముఠా యూనియన్ నాయకులు గుడిమెట్ల ఆదాము, పోరుమామిళ్ల వెంకటేశ్వర్లు, ధారా నరసింహారావు, కోటేశ్వరరావు, మువ్వా వెంకట్ రాజు, సుంకేసుల గాలయ్య, సురగని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామికి అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 29**

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం నందు స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయము స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేకొత్సవం భక్తిశ్రద్ధలతో సాగింది ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామికి అభిషేకాలు నిర్వహించారు అనంతరం స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం తదుపరి మహా నైవేద్యాంతో ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు తీర్చుకునేందుకు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి పూజలు అందించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సోడా ఆదినారాయణ, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం విజేతలకు బహుమతులు



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 29**

శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు . ఇందులో స్కూల్ పిల్లలు పాల్గొని చిత్రాలను చిత్రించి తమ ప్రతిభను చాటారు. ఈ చిత్రలేఖనం పోటీల్లో మొదటి బహుమతి భార్గవి రెండో బహుమతి సిరి వెన్నల మూడో బహుమతి రంగ ప్రణీత్ లకు యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుడు పీరయ్య ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్ ప్రసన్నకుమారి విశ్రాంత ఉపాధ్యాయులు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి. రామిరెడ్డి కార్యదర్శి ఎస్ డి. ఫరూఖ్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సత్య మాంబ దేవికి మహిళలు నైవేద్యాలు సమర్పణ



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 29**

ఆషాడ మాసం రెండవ ఆదివారం కావడంతో శ్రీ కోట సత్యమంబా దేవి ఆలయం భక్తులతో కోటా సత్యమంబాదేవిని ప్రత్యేక అలంకరణలోభక్తులకు దర్శనం దర్శనం కల్పించారు. బేస్తవారిపేట మండలం గొట్లమిళ్ళ గ్రామంలో ఉన్న సత్యమంబాదేవి ఆలయానికి భక్తులు భారీగా చేరుకొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం రెండవ ఆదివారం కావడంతో మహిళలు ఆలయానికి భారీగా తరలివచ్చి అమ్మవారిని నైవేద్యాలు, బోనాలు సమర్పించారు. మొక్కుబడుతున్నటువంటి భక్తులు అమ్మవారికి కుంకుమ ఎద్దుల బండ్లు కట్టి మేళతాళలతో ఊరేగింపుగా వచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు రమణస్వామి ఆధ్వర్యంలో శ్రీనివాసులు, వెంగళరావు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కమిటీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆషాడంలో మొక్కుబడి ఉన్నటువంటి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని దర్శించుకునేందుకు కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు,గిద్దలూరు మండల ప్రజలతోపాటు మార్కాపురం మరియు నంద్యాల నుండి భారీగా భక్తులు తరలించారు.భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# గ్రామాలలో మొదలైన మొహరం పర్వదినాల వేడుకల సందడి

**పీర్ల చావీడులలో ప్రతిష్టించిన పీర్లు.**
**ముజావర్ల ఆధ్వర్యంలో సాగుతున్న ప్రత్యేక ఫాతెహా కార్యక్రమాలు.**
**తప్పెట్ల మోతలు, చిన్నారుల కేరింతలతో సందడిగా మారిన గ్రామాలు.**







**కొమరోలు పెన్ పవర్ జూన్ 29**

కొమరోలు మండలంలోని పలు గ్రామాలలో మొహరం పర్వదినాల వేడుకల సందడి ప్రారంభమైంది. మొహరం నెల చంద్రోధాయాన్ని చూసిన ముజావర్లు పీర్లను చావీడులలో ప్రతిష్టించారు. గత ఏడాది మొహరం పర్వదినాల వేడుకలు ముగింపు సందర్భంగా నిర్వహించిన షహదత్ అనంతరం పీర్లను శుభ్రపరచి పెట్టెలలో భద్రపరిచి పీర్ల సావిడిలలో అటకలపై పెట్టారు .కాగా ఈ సంవత్సరం మొహరం నెలవంక చూసిన వెంటనే అటకలపై నుంచి పెట్టెలను దింపి పెట్టల లోని పేర్లను శుభ్రపరచి పీర్ల చావిడులలో ప్రతిష్టించారు. ఆ సందర్భంగా గ్రామాలలోని పీర్ల చావిడిల ప్రాంగణాలు చిన్నారుల కేరింతలు, తప్పెట్ల మోతలతో మార్మో గుతున్నాయి . ముజావర్లు పీర్ల చావిదులలో ప్రతిరోజు ప్రత్యేక ఫాతిహాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుల మతాలకు అతీతంగా వారం రోజులపాటు సాగే మొహరం పర్వదిన వేడుకలలో పాల్గొని మొక్కలు తీర్చుకునేందుకు దూర ప్రాంతాలలోని బంధుమిత్రులు స్వగ్రామాలకు చేరుకునేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. కొమరోలు మండలంలోని కొమరోలు ,అల్లినగరం ,రెడ్డి చర్ల, మల్లారెడ్డి పల్లె ,ఎడమ కళ్ళు, ముక్తాపురం ,రాజుపాలెం, దద్దవాడ, గుండ్రెడ్డిపల్లి ,,నల్లగుంట్ల,,చింతలపల్లె ,బాదినేని పల్లె, సూరవారిపల్లె, పోసు పల్లె తదితర గ్రామాలలో మొహరం వేడుకలను ఆనందోత్సవాలతో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

## గ్రూప్ 1 ఫలితాలలో సత్తా చాటిన యడవల్లి విద్యార్థిని



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 29**

రాచర్ల మండలం యడవల్లి గ్రామానికి చెందిన కటకం స్వాతిక గ్రూప్ 1 పరీక్షలలో సత్తా చాటి రాష్ట్రస్థాయిలో 440 ర్యాంక్ సాధించింది యడవల్లి గ్రామానికి చెందిన కటకం విద్యాసాగర్ నాగేంద్రమ్మ దంపతుల కుమార్తె స్వాతిక ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలలో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించింది. సాత్విక డిప్యూటీ కలెక్టర్ గా ఉద్యోగం పొందే అవకాశాలు ఉన్నట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. సాత్వికకు గ్రామస్తులు, స్నేహితులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## యడవల్లిలో పుష్పాలంకరణ వేడుకలలో పాల్గొన్న వైపాలెం దర్శి శాసనసభ్యులు టి చంద్రశేఖర్. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి





37,38,39

**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూన్ 29**

మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్యాల వెంకటేశ్వరెడ్డి కుమార్తె పుష్పాలంకరణ వేడుక ఆదివారం శోభాయమానంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు దర్శి శాసనసభ్యులు డా. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ హాజరయ్యారు. చిన్నారి పుష్పాన్ని ఆశీర్వదించి, కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. వేడుక సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సంప్రదాయాలను సంరక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామస్థులు, బంధువులు, స్థానిక నాయకులు పెద్దఎత్తున పాల్గొని వేడుకను మరింత శోభాయమానంగా మార్చారు. పుష్పాలంకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన చిట్యాల కుటుంబానికి హర్షాతిరేకంతో అభినందనలు వెల్లువెత్తాయి. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి. చిట్యాల గంగరాజు. శ్రీరాములు సిహెచ్. యోగి రెడ్డి. దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్. అల్లు వెంకటరమణారెడ్డి. చిట్టి వెంకటేశ్వర్ రెడ్డి. సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వైసిపి టియుసి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ షేక్షావలి. ఎస్ రామ కొండయ్య వై లింగారెడ్డి. ఎం మధుసూదన్ రెడ్డి. యడవల్లి వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



## రెడ్డి చర్ల ,బ్రాహ్మణపల్లె పంచాయతీలలోని గ్రామాలకు రెండు రోజులపాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఈనెల 30 వచ్చే నెల ఒకటవ తేదీ లలో సరఫరా నిలిపివేత.**

**వినియోగదారులు సహకరించాలని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు విజ్ఞప్తి.**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 29**

కొమరోలు మండలంలోని రెడ్డి చర్ల, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలకు రెండు రోజులపాటు విద్యుత్ సరఫరా పిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏ ఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. మండలంలో అమలు జరుగుతున్న ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా కొత్త లైన్ల ఏర్పాటులో భాగంగా ఈనెల 30వ తేదీ ,జూలై 1వ తేదీన రెడ్డి చర్ల, బ్రాహ్మణ పల్లె గ్రామపంచాయతీలలో కొత్త విద్యుత్తు లైన్లఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. అందువల్ల సదరు రెండు రోజులపాటు రెడ్డి చర్ల, బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా ఆయన తెలిపారు కావున వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## సాంబయ్య సేవలు ఎంతో ప్రశంసనీయం

**జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు**







**పొదిలి, పెన్ పవర్, జూన్ 29**

పొదిలి ఆర్టీసీ డిపోలో పనిచేసిన పుల్లలచెరువు సాంబయ్య సేవలు ఎంతో ప్రశంసనీయమని జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు అన్నారు ఆదివారం నాడు స్థానిక ఆర్టీసీ డిపో ప్రాంగణంలో సాంబయ్య పదవి విరమణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో తాను కూడా ఆర్టీసీ ఉద్యోగిగా పనిచేసిన సంఘటనలు, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని, అయితే ఆ ఉద్యోగి తాను పదవీకాలంలో చేసిన సేవలు మాత్రం చిరస్థాయిగా నిలుస్తాయని వెంకటేశ్వర్లు చెప్పారు పొదిలి ఆర్టీసీ డిపోలో ట్రాఫిక్ విభాగపు ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన సాంబయ్య శేష జీవితం ప్రశాంతంగా జరగాలని వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ వి శంకరరావు, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు షేక్ అలీ తోపాటు పలువురు వివిధ ఆర్టీసీ సంఘాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకు ఉద్యోగి లక్ష్మయ్య సేవలు అమోఘం




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 29**

మండల కేంద్రమైన సిఎస్పురం పట్టణానికి చెందిన వేంపాటి లక్ష్మయ్య వెలిగండ్ల కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఏర్పాటుచేసిన కార్టూన్ స్థానిక ఎలిమెంటరీ స్కూల్లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అంబవరం కెనరా బ్యాంకు మేనేజర్ చెన్నయ్య మరియు సిఎస్పురం మాజీ సిండికేట్ బ్యాంక్ మేనేజర్ బాల గురవయ్య , జర్నలిస్ట్ ఎస్పీ నాయుడు , సహోద్యోగులు, కస్టమర్లు పాల్గొని వేంపాటి లక్ష్మయ్య ను శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మయ్య గత 20 సంవత్సరాలు నుండి బ్యాంకు లో ఉద్యోగిగా పనిచేస్తున్నారని, మొట్టమొదటిగా సిండికేట్ బ్యాంకులో పనిచేస్తూ తదుపరి కెనరా బ్యాంకులో పనిచేస్తూ బ్యాంకు ద్వారా అనేకమంది కస్టమర్లతో స్నేహితులతో మంచి అనుబంధంగా ఏర్పడిందని అది జీవితాంతం గుర్తుండిపోతుందన్నారు ఆయన భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆకాక్షించారు భవిష్యత్తులో కుటుంబం, స్నేహితుల మధ్య ఆనందంగా గడపాలని ఆశాభవ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సిఎస్పురం మండలం నుంచి పెద్ద ఎత్తున రాజకీయ నాయకులు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన లో తొలి అడుగు సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 29**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం మంగళగిరిలో ఆదివారం జరిగిన లో "సుపరిపాలన లో తొలి అడుగు-ఇంటింటికి టీడీపీ" సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన దిశా నిర్దేశం కార్యక్రమం జరిగింది. మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్ , అనగాని సత్యప్రసాద్, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, సహచర శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో సుపరిపాలనలో తొలి అడుగు పుస్తకాన్ని ఆయన తిలకించారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రభుత్వ ప్రగతి ని గుర్తు చేసుకున్నారు.

## ముత్తుముల వెంకటరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన వైసీపీ నేతలు

***బాదినేని పల్లి గ్రామానికి వెళ్లి వెంకట రెడ్డి మృతదేహం పై పూలమాలలు వేసిన నివాళి అర్పించిన జడ్పీటీసీ సభ్యులు సారె వెంకట నాయుడు, మండల వైసిపి సీనియర్ నేత నాదెండ్ల వెంగయ్య చౌదరి తదితరులు.***




**కొమరోలు పెన్ పవర్ జూన్ 29**

కొమరోలు మండలం బాదినేని పల్లి గ్రామానికి చెందిన ముత్తుముల సుబ్బారెడ్డి( ఆంధ్రజ్యోతి విలేకరి) తండ్రి ముత్తుముల వెంకట రెడ్డి మృతి పట్ల కొమరోలు మండలం వైసిపి నాయకులు సంతాపం వ్యక్తం చేసి సుబ్బారెడ్డి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. బాధనేనిపల్లి గ్రామానికి చెందిన ముత్తుముల వెంకట రెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు షేక్ సుభాని ఎన్ తిరుపతి రాజు ,జాజం వెంకటరమణ ,పలువురు సర్పంచులు ,మాజీ ప్రజా ప్రతినిధులు ,వైసిపి నేతలు, కార్యకర్తలు ఆదివారం బాదినేనిపల్లి గ్రామానికి వెళ్లి వెంకటరెడ్డి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు .ఆ సందర్భంగా సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి ప్రకటించారు. ఆ కార్యక్రమంలో పలు గ్రామ పంచాయతీలకు చెందిన వైసిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకునికి పలువురి పరామర్శ

**పొదిలి, పెన్ పవర్, జూన్ 29**

భారతీయ జనతా పార్టీ నాయకునికి పలువురు పరామర్శించారు బిజెపి మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఇటీవల అనారోగ్యకారణంతో వైద్యశాలలో చికిత్స పొంది తన స్వగ్రామమైన పొదిలి మండలంలోని కష్టాలపల్లి గ్రామానికి విచ్చేసి విశ్రాంతి తీసుకుంటున్నారు ఈ సమాచారం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకు లు పలువురు ఆదివారం నాడు శ్రీనివాసరెడ్డిని కలసి పరామర్శించారు అలాగే ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు శ్రీనివాసరెడ్డిని కలసిన వారిలో మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, మండల బిజెపి కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష తదితరులు ఉన్నారు.



### నాడు రాజకీయ నియంతృత్వం ..

# నేడు మతతత్వ నియంతృత్వం...

**- సోషలిజం తప్ప మరో మార్గం లేదు**

**- ఎమర్జెన్సీ నాడు నేడు సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీ రాంభూపాల్**




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 29**

నాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ప్రత్యక్ష;ఎమర్జెన్సీ కొనసాగిస్తే నేడు;అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు వి రాంభూపాల్ విమర్శించారు. అదివారం సీపీఐ(ఎం); ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాల అయిన సందర్భంగా ఎమర్జెన్సీ నాడు- నేడు అనే అంశంపై జరిగిన; సదస్సు లో ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు అధ్యక్షతన జరిగిన ఈ; సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాంభూపాల్ మాట్లాడుతూ;1975లో జూన్ 25 అర్ధరాత్రి; నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని ప్రకటించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని, ప్రతిపక్షాల నాయకులను, విద్యార్థి నాయకులను, కార్మిక నాయకులను ప్రధానంగా సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలు అందరిని మీసా చట్టం కింద అరెస్టు చేసి జైలు పాలు చేశారని; ఆరోపించారు. 18 నెలలు పాటు నిర్బంధం కొనసాగినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాయబరేలి లో; తన గెలుపు చెల్లదని కోర్టు తీర్పు ఇచ్చిన నేపద్యంలో; పార్లమెంట్ లో తన ఓటు హక్కును కాపాడుకునేందుకు అప్రజాస్వామిక పద్దతిలో 356,ఆర్టికిల్ ప్రయోగించి పార్లమెంట్ లో చర్చ లేకుండా, కాబినెట్ ఆమోదం లేకుండా, రాష్ట్రపతి అనుమతి లేకుండా అర్ధరాత్రి వేళ తీవ్ర నిర్బంధం విధించినట్లు ఆరోపించారు. ఎమర్జెన్సీ కాలంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి పోరాడినట్లు;మోడీ ప్రకటించటం పచ్చి అబద్ధమని ఆరోపించారు. అప్పటి ఆర్ ఎస్ ఎస్ ద్వంద్వ విధానాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఎమర్జెన్సీ కి అనుకూలంగా వ్యవరిస్తున్నట్లు దేవరస్ 3సార్లు లేఖలు రాసిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.; ఎమర్జెన్సీ కాలంలో బెంగాల్ ప్రభుత్వం సిపిఎం పై తీవ్ర నిర్బంధం విధించినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నిర్భంధ కాండ; వల్ల 1148 మంది కార్యకర్తలు హత్య గావించబడ్డారని,వేలాది మంది ఆస్తులు లూటీ అయ్యాయని పేర్కొన్నారు. ఈ; కాలంలో మీసా చట్టాన్ని ప్రయోగించి 38,418 మందిని,జాతీయ భద్రతా చట్టం కింద మరో 72,316 మందిని నిర్బంధించిందని, దేశవ్యాప్తంగా 1.18 లక్షల మంది అక్రమంగా అరెస్టు అయ్యారని ఈ సందర్భంగా వివరించారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఇటువంటి; నిర్బంధం మరెన్నడు జరగలేదన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ఎమర్జెన్సీని బలపరిచింది; ఆర్ఎస్ఎస్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమర్జెన్సీ పరిణామాల అనంతరం అధికారంలోకి వచ్చిన జనతా పార్టీని కూల్చింది కూడా; ఆర్ఎస్ఎస్ శక్తులేనని ఆయన గుర్తు చేశారు. ఇందిరాగాంధీ కొనసాగించిన ఎమర్జెన్సీని మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆరోపించారు. మోడీ అధికారం చేపట్టిన 11 ఏళ్ల కాలంలో తీవ్ర నిర్బంధం కొనసాగు తున్నట్లు ఆరోపించారు. నేడు బిజెపి అధికారంలోకి వచ్చిన దశాబ్ద కాలం పైగా ప్రశ్నించే వారిని, నరేంద్ర మోడీని విమర్శించిన వారిని ఉపా చట్టం కింద అరెస్ట్ చేసి ఆరు నెలలకు పైగా బెయిల్ రాకుండా నిర్బందిస్తున్నారని ఆరోపించారు. విమర్శించిన వారిని జాతి ద్రోహులుగా , దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ దాడులు చేస్తున్నారని న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రభీర్ పూర్ఖయస్త, స్టాన్ స్వామి ఉదంతాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.351ఏ దేశద్రోహం చట్టం చెల్లదని సుప్రీం కోర్టు తీర్పు ను లెక్క చేయకుండా 459 పై అక్రమ కేసులుపెట్టి జైలు కు పంపగా కేవలం ఇద్దరి పై మాత్రమే రుజువు అయినట్లు తెలిపారు. కాగా ఉపా చట్టం కింద 10558 మందిని జైలు కు పంపిస్తే 457 మందిపై మాత్రమే రుజువు అయినట్లు గుర్తు చేశారు. రాజ్యాంగ హక్కులను కాలరాయడంతో పాటు రాజ్యాంగాన్నే మార్చేకుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. నాడు ప్రత్యక్ష నియత్రుత్వం కొనసాగితే; నేడు పరోక్షంగా నియత్రుత్వం కొనసాగుతుందన్నారు. పహాల్గం దాడులు మొదలు ఆపరేషన్ సింధూర్ ఘటన వరకు జరిగిన ఏ అఖిల పక్ష సమావేశానికి హాజరు కావడం, లేదా పార్లమెంట్ ను సమావేశ పరచడం వంటి చర్యలు కంటే బీహార్ ఎన్నికలు ముఖ్యంగా భావిస్తున్న మోడీ తనకు తాను విశ్వ గురు గా ప్రకటించుకుంటున్నారని ఆరోపించారు. భిన్న మతాల ప్రజాస్వామ్య వ్యవస్థలో మతనియంతృత్వం కొనసాగాలని ఆర్ ఎస్ ఎస్, బి జె పి యోచిస్తుందని ఈ కారణంగా రాజ్యాంగం లోని సెక్యులరిజం, సోషలిజం పదాలు తొలగించే ప్రస్తావన తెస్తున్నట్లు ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో లౌకికశక్తులు ప్రజాతంత్ర వాదులు ఐక్యమై సెక్యులరిజాన్ని కాపాడుకోవాలన్నారు. కాగా మోడీ మతతత్వ నియంతృత్వాన్ని ఎదిరించడానికి సోషలిజం ఒక్కటే మార్గం అన్నారు. సదస్సులో; పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు, కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు వై సిద్దయ్య, ఏ వి పుల్లారావు మాట్లాడారు. సదస్సు లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధిలో వెలిగిన వీధి దీపాలు.

**పెన్ పవర్ కథనానికి స్పందన.**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 29.**

కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధిలో వీధి దీపాలు ఆదివారం సాయంత్రం నుంచి వెలిగి వెలుగులు నింపాయి. కొమరోలు లోని ఆర్ అండ్ బి ప్రధాన రోడ్డు నుంచి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మీదుగా గుట్ట వరకు ఏర్పాటు చేసిన వీధి దీపాలు గత మూడు రోజులుగా వెలుగలేదు. దీనితో ఆ వీధి అంధకారంలో ఉంటూ వచ్చింది. పాదచారులు రాత్రి వేళల్లో చిమ్మ చీకట్లో నడిచేందుకు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని వివరిస్తూ ఆదివారం పెన్ పవర్ దినపత్రికలో 'అంధకారంలో కొమరోలు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధి" అనే శీర్షికతో వార్తా కథనం వెలువడింది .సదరు వార్త కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ సిబ్బంది ఆదివారం విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేశారు .దీనితో ఆదివారం సాయంత్రం నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వీధిలో వీధి దీపాలు వెలిగి వీధికి వెలుగులు నింపాయి. దీనితో పలు వీధుల ప్రజలు ,పాదచారులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ సిబ్బంది కి ధన్యవాదాలు తెలుపుతూ అభినందించారు.

## రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో మెలగండి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు**




**మార్కాపురం ఆర్.సి ఇంచార్జి పెన్ పవర్ జూన్ 29**

ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మార్కాపురం సబ్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురంలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు టౌన్ టేషన్ లో ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాం ఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్,రూరల్ సబ్ ఇన్స్పెక్టర్లు రాజమోహన్, అంకమ్మరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తుముల వెంకట రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన టిడిపి నేత ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి.

**బాజినేనిపల్లి గ్రామానికి వెళ్లి నివాళులర్పించిన కృష్ణ కిషోర్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు .**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 29**

కొమరోలు ఆంధ్రజ్యోతి విలేకరి ముత్తుముల సుబ్బారెడ్డి తండ్రి ముత్తుముల వెంకటరెడ్డి మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి సంజీవరెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నేతలు సంతాపం వ్యక్తం చేసి సుబ్బారెడ్డి కుటుంబాన్ని సానుభూతి ప్రకటించారు. బాదినేనిపల్లి గ్రామానికి చెందిన ముత్తుముల సుబ్బారెడ్డి ఆంధ్రజ్యోతి విలేకరి తండ్రి వెంకటరెడ్డి 72 శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం వెంకటరెడ్డి అంత్యక్రియలు బాదినేని పల్లెలో నిర్వహించారు. సమాచారం అందుకున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు గిద్దలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి, కొమరోలు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుములసంజీవరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ బిజ్జాల తిరుమలరెడ్డి, గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్ షేక్ హసీనా, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు గజ్జలకొండ నారాయణ, కొమరోలు గ్రామపంచాయతీ వార్డు మెంబర్ షేక్ సుభాని , తెలుగుదేశం



పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి షేక్ నాయబ్ రసూల్, బిన్నీ భాష, తదితర నేతలు ఆదివారం ఉదయం బాదినేని పల్లి గ్రామానికి వెళ్లి వెంకటరెడ్డి పూలమాలు వేసి నివాళులర్పించారు .ఆ సందర్భంగా సుబ్బారెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆ కార్యక్రమంలో టిడిపి నేతలు పాలుగుళ్ల మల్లికార్జున్ రెడ్డి, న్యాయవాది విజయ కుమార్ రెడ్డి , పేరాల లక్ష్మీనరసయ్య ,పెనుగొండ రమణ, , తుమ్మలపెంట వెంకటరమణ, బద్రీ నాగేశ్వర రెడ్డి , ముత్తుముల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు లో శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం





**భట్టిప్రోలు, పెన్ పవర్ జూన్ 29**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి భారతదేశ ప్రచార యాత్రలో భాగంగా శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర ఆదివారం భట్టిప్రోలు గ్రామంలో జరిగినది. భట్టిప్రోలు గ్రామ మరియు పరిసర గ్రామాల ప్రజలందరూ కూడా ఈ యొక్క రథయాత్రలో పాల్గొన్నారు. భక్తులు దివ్య హారతులతో, మంగళ వాయిద్యాలతో, చిన్నారుల కోలాట ప్రదర్శనతో శ్రీ బాబా వారి ప్రచార రథం భట్టిప్రోలు పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భట్టిప్రోలు శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ శ్రీ మానేపల్లి సుబ్బారావు, భజన మండలి సభ్యులు తూనుగుంట శ్రీధర్, తమ్మన రమేష్ బాబు, నంబూరు నాగభూషణం, తూనుగుంట్ల నాగమణి, తమ్మన మాధవి, మద్దుల చంద్ర కిషోర్, మద్దుల నలిని, మాటూరు వెంకటలక్ష్మి కుమారి, ఆలపాటి ఉషారాణి, తూనుగుంట్ల హారిక, బూరెల ధనలక్ష్మి, బూర్లే అరుణకుమారి, మానేపల్లి శశికళ, మానెపల్లి సాయి గణేష్ కుమార్ పలువురు భక్తులు పాల్గొన్నారు. తొలుత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ అధ్యక్షులు తూ నుగుంట్ల సాయిబాబా రథం ముందు గుమ్మడికాయ దిగుదుడిసి, టెంకాయలు సమర్పించారు.

## మహా న్యూస్ టివి చానెల్ ఆఫీసు మీద దాడి హేయమైన చర్య

-వేల్పూరి శ్రీనివాసరావు.



**భట్టిప్రోలు, పెన్ పవర్ జూన్ 29**

మహా న్యూస్ ఛానల్ పై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడి హేయమైన చర్య అని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఛానల్ పై దాడి పట్ల కేసిఆర్, కే.టి.ఆర్.లు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహా న్యూస్ చైర్మన్ వంశీ కృష్ణ కు రక్షణ కల్పించాలని సిఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. 1000 మంది ఫోన్ లను రహస్యంగా వినడం మహా నేరం కాదా అని ప్రశ్నించారు.

## పేకాట స్థావరం పై దాడి-12 మంది అరెస్ట్

**భట్టిప్రోలు పెన్ పవర్, జూన్, 29**


భట్టిప్రోలు మండలంలోని గొరిగపూడి గ్రామపంచాయతీ పరిధిలోని వరికూటివారి పాలెం పొలాలలో పేకాట సవరం పై దాడి జరిపినట్లు భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై తమ సిబ్బందితో వరికోటి వారి పాలెం లో జరుగుతున్న పేకాట స్థావరంపై దాడి చేసి 12 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకొని రూ 20,300 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. 12 మంది వ్యక్తులు అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.




# కావలి పట్టణ ఎమ్మెల్యే ఫ్లెక్సీ పెట్టుకోండి.. ఎన్ని గంటలైనా వ్యాపారాలు చేసుకోండి. -నేను ఎమ్మెల్యేతో మాట్లాడతా.











**కావలి పెన్ పవర్ జూన్ 29**

కావలి పట్టణంలో ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్ ఏమిటంటే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులను ఫ్లెక్సీలుగా తమ దుకాణం ముందు కట్టుకుంటే ఎవరి వలన ఏ ఆపద రాదని ఒక తెలుగుదేశం పార్టీ నాయకుడు ఒక దుకాణం ముందు నిలబడి ఆదుకాణ యజమానితో మాట్లాడుతున్న మాటలు ఇవి... ఇటీవల వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరిన ఒక నాయకుడు దుకాణదారులతో ఈ విషయం చర్చించుచుండగా పక్కన ఉన్న మిగతావారులు ఆశ్చర్యం తో చూస్తున్నారు.... ఎక్కడ ముగ్గురు నలుగురు కావలి పట్టణంలో కూడి ఇదే విషయాన్ని చర్చించుకోవడం చర్చనీయా అంశంగా మారింది. అంటే కావలి పట్టణంలో సామాన్య మానవుడు ఒక దుకాణం పెట్టుకొని తమ కుటుంబాన్ని పోషించుకోవాలి అంటే ఎవరి వలన ఆపదలు రాకుండా ఉంటే ఉండాలి.... అంటే అధికార పార్టీ ఎమ్మెల్యే ఫ్లెక్సీలు కట్టుకుంటే చాలా అని ప్రజల్లో వారికి వారే కొంతమందితో చర్చించుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది ప్రస్తుతం కావలి పట్టణములు ఇదే చర్చ జోరుగా సాగడం విశేషం. రాబోయే రోజుల్లో ఇంకొక పార్టీ అధికారంలోకి వస్తే మరల ఆ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు ఫ్లెక్సీ పెట్టుకోవడం ఇదేనా రాజకీయం అని ప్రజలు, ప్రజా సంఘాలు, విశ్లేషకులు చర్చించుకోవడం కావలి పట్టణంలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది .

## మరణానికి కారణమయ్యే
# మత్తును తరిమేద్దాం



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జూన్ 29**

సమాజంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమించి, మానవాళిని సమూలంగా నిర్వీర్యం చేస్తూ మనుషుల మరణానికి కారణమవుతున్న మత్తును సమాజం నుండి తరిమేద్దాం రండి అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పిలుపునిచ్చారు. 'డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు' అనే నినాదంతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పిలుపును అందుకుని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జయరాంరావు వీధి లోని, పూసల వీధి కూడలిలో మాదక ద్రవ్యాల నిరోధకంపై ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. గత వైసిపి ప్రభుత్వంలోని పెద్దలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉండి, అరాచక వాదులకు టానిక్ వలె ఉపయోగపడిన గంజాయి మహమ్మారిని సమాజంలో లేకుండా సమూలంగా నాశనం చేయడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుండి మాదకద్రవ్యాల ముప్పును నిర్మూలించడానికి మరియు అందరికీ ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం దృఢమైన చర్యలు చేపట్టి %జూజుస్త్రఉజూ% అనే స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడానికి చొరవ చూపడం జరిగింది. ఇది మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరాటంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని పేర్కొన్నారు. ఇందుకు ప్రజల భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యమైనదని, మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి మరియు మన యువత శ్రేయస్సు మరియు భవిష్యత్తును కాపాడుకోవడానికి మనం పౌరులుగా, కుటుంబాలుగా మరియు సంస్థలుగా కలిసి సమిష్టిగా పోరాడితేనే మత్తు రహిత సమాజాన్ని చూడగలమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, మునిరాజా యాదవ్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్, సయ్యద్ చాంద్ బాషా, మణి, భగత్, సంజాకుల మురళీకృష్ణ, బిజెపి నాయకుడు సుకుమార్, శివ, సులేమాన్, గగన్ యాదవ్, కృష్ణమూర్తి, అహ్మద్, రియాజ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కావలి లో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ స్పెషల్ డ్రైవ్





**కావలి రూరల్ - పెన్ పవర్ జూన్ 29**

నెల్లూరు జిల్లా ను బాలకార్మిక రహిత జిల్లా గా చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సూచనలతో సి.ఏ.సి.ఎల్. (క్యాంపెయినింగ్ ఎగైనెస్ట్ చైల్డ్ లేబర్) జిల్లా కన్వీనర్ అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో శనివారం డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ కావలి, జలదంకి లోని పలు దుకాణాలను తనిఖీ చేసినారు. ఈ తనిఖీల్లో భాగంగా వారు దుకాణాల యజమానులతో మాట్లాడుతూ చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని, ఎక్కడైనా పిల్లలు పని చేస్తున్నట్లు కనిపిస్తే ఆ షాపు యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కేసు నమోదు అయితే చట్టపరమైన సమస్యలను ఎందుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులైన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు పి. అనిల్ కుమార్, ఐ. వెంకటేశ్వర్లు, ఏ.ఎస్.ఐ. డి. సతీష్, సి.జె.డబ్ల్యూ.ఎస్. ప్రాజెక్టు కో ఆర్డినేటర్ జి. శుభకిరణ్, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం

**ఉదయగిరి పెన్ పవర్ - జూన్ 29**

ఉదయగిరి మండల పరిధిలోని వెంకట్రావుపల్లి లో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చడంతో ఆ పాఠశాలను విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం పరిశీలించారు. ప్రాథమికొన్నత పాఠశాల నుండి ఉన్నత పాఠశాలగా మార్చడంతో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పాఠశాలను పరిశీలించడం జరిగిందని మువ్వా రామలింగం తెలిపారు. పాఠశాల పరిసరాలను పరిశీలించడం జరిగిందని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత పాఠశాల అభివృద్ధికి కూడా కృషి చేయాలని మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డిని ఆయన కోరారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏపీసీ వెంకట సుబ్బయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గురునాథంకు అభినందనలు తెలిపిన పల్లపోతు వెంగళరావు



**కందుకూరు పెన్ పవర్, జూన్ 29**

నాడు బడుగు బలహీనవర్గాలు అండగా ఉంటాను వారిని రాజకీయంగా ఉన్నత స్థాయికీ తిసుకొని రావడం నాది బాధ్యత అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ప్రకటించి నేడు ఆచరణ లో చూపించారని మండల టిడిపి యువ నాయకులు పల్లపోతు వెంగళరావు అన్నారు. లింగసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడు గా ఎస్సీ కీ కేటాయించి, లింగసముద్రం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడుగా పూరిమిట్ల గురునాధం ని నియమిండచడం ఎంతో గొప్ప విషయం వారికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు అని వెంగళరావు తెలిపారు. గురునాథం మండల తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అందరూ సహకరించాలని వెంగళరావు కోరారు.

# ఎమ్మెల్యే ఇంటూరిని అభినందించిన లోకేష్

## రాష్ట్ర టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**కందుకూరు పెన్ పవర్, జూన్ 29:**

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆదివారం జరిగిన రాష్ట్ర టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ , రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, మరి ఇతర ప్రజాప్రతి నిధులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటి ప్రచారంపై చర్చ..– జులై 2 నుంచి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహణ ..– పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై నేతలతో చంద్రబాబు నాయుడు మాట్లాడారు. అనంతరం లోకేష్ ను ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు కలవగా ప్రత్యేకంగా నాగేశ్వరావును అభినందించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరిని ప్రత్యేకంగా లోకేష్ భుజం తట్టి అభినందించారు.

# సముద్ర తీరం వద్ద ప్రత్యేకంగా నిఘా

**చీరాల,పెన్ పవర్,జూన్ 29**

చీరాల మండలం వాడరేవు సముద్రతీరం ను ఎస్సై చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. పర్యాటకులకు సూచనలు చేస్తూ సముద్రం లోపలికి వెళ్ళవద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం సముద్ర తీరంలో డ్రోన్లతో పరిసర ప్రాంతాల్లో పరిశీలించారు. అసాంఘిక కార్యకలాపాలును అరికట్టేందుకు స్రీన్లతో ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.



# రైతులకు మద్దతు ఇస్తే అరెస్టు చేస్తారా..?

## ఆమ్ ఆద్మీ నేత నేతి మహేశ్వర రావు





**కందుకూరు పెన్ పవర్, జూన్ 29**

రైతులకు అన్యాయం జరుగుతుందని మద్దతు ఇస్తే పోలీసులు అరెస్టు చేయడం దారుణమని ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కన్వీనర్ నేతి మహేశ్వరరావు అన్నారు. ఇండోస్సోల్ కి పచ్చని పంట పొలాలను ఇవ్వడాన్ని నిరసిస్తూ కరేడు పరిసర ప్రాంత రైతు నాయకులు మద్దతుగా అమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి కొనసాగింపుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకర పద్మశ్రీ, విశ్రాంత ప్రొఫెసర్ సామాజిక కార్యకర్త సుందర తో కలిసి వెళ్తుంటే కరేడు దగ్గర కారును ఆపి అమ్ ఆద్మీ పార్టీ కందుకూర్ అసెంబ్లీ కన్వీనర్ నేతి మహేశ్వర రావు ని అరెస్టు చేయాలని ఆలోచనతో పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యంగా కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు ఉలవపాడు ఎస్ఐ అంకమ్మ రావు దురుసుగా ప్రవర్తించడం దారుణమని అన్నారు. నేతి మహేశ్వర రావు ని అరెస్టు చేయడానికి ప్రయత్నించగా కాంగ్రెస్ నాయకురాలు సుంకర పద్మశ్రీ ఏమన్నా రౌడీ రాజ్యమా ప్రజాస్వామ్యం నా అని ప్రశ్నించారు. కుర్ర వసుంధర మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఇలాంటి అరాచక వాతావరణం ఊహించలేదు అని కక్ష గట్టి అరెస్టు చేయాలనే ఆలోచించడం ప్రజాస్వామ్యకు చర్య అని మహేశ్వరరావుని అరెస్టు చేయకుండా అడ్డు నిలబడ్డారు. ఈ క్రమంలో సుంకర పద్మశ్రీ, వసుంధర మీడియాతో మాట్లాడేందుకు ప్రయత్నించగా బలవంతంగా మహిళా కానిస్టేబుల్ తో కారులోకి ఎక్కించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఉలవపాడు ఎస్ఐ అంకమ్మరావు నేతి మహేశ్వర రావు ని బయటకు లాగి అరెస్టు చేసి తీసుకెళ్లడం కోసం కారు డోర్లను పగలగొట్టే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. రైతు నాయకులను నేతి మహేశ్వరరావు ని పద్మశ్రీ శంకరన్న సుందర ని బలవంతంగా కందుకూరు పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. కేసు పెట్టి విడుదల చేసిన సందర్భంగా నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు మా ఇద్దరు అక్కలు లేకపోతే నన్ను అరెస్టు చేసి కక్ష తీర్చుకునే పరిస్థితి ఉండేది అని అలాంటి సంస్కృతి కందుకూరికి మంచిది కాదు అని అన్నారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం రాత్రి నన్ను భయపెట్టడం జరిగింది అని కందుకూరు ప్రాంతాన్ని ప్రశాంతంగా ఉంచే బాధ్యత తీసుకుంటానని ప్రమాణం చేసిన కందుకూరు ఎమ్మెల్యే రైతులకు మద్దతుగా నిలిచిన నన్ను బెదిరించడం అంటే కొత్త సంస్కృతిని సమర్థించడమే అని అలాంటి సున్నిత ప్రాంతమైన కందుకూరులో మంచిది కాదు అని అన్నారు. కందుకూరు ఎమ్మెల్యే అంటే కందుకూరు ప్రజలందరికీ కూడా ప్రతినిధి కాబట్టి కాబట్టి రైతుల ప్రక్షాళన ఉండండి అని అడగడం మా హక్కు అని అలాగే మీరు రైతుల పక్షాన నిలబడితే మీ వెంట మేము కూడా నడుస్తాము అని అన్నారు. మాజీ ప్రొఫెసర్ కుర్ర వసుంధర మాట్లాడుతూ అభివృద్ధి అంటే పొలాలను దానిమీద ఆధారపడ్డ రైతులను రైతు కూలీల ఉపాధిని కొట్టేసి కార్పొరేట్లకు కట్టబెట్టడం అని ప్రశ్నించడం జరిగింది. అమరావతి ఉద్యమంలో గత ప్రభుత్వం వ్యవహరించినట్లే ఈ ప్రభుత్వం వ్యవహరించడం దురదృష్టమని అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ తమ్ముడు మహేశ్వర రావు ని బయటికి లాగేయండి అని కారు తలుపులు లాగేసి అరెస్టు చేయాలని చూడడం అలాగే మహిళలమైన మా మీద దురుసుగా మాట్లాడడం ఏకవచనంతో మాట్లాడడం చూస్తుంటే పోలీసులు భయపెట్టే విధానం కరేడు ప్రాంతంలో కనబడుతుంది అని అమరావతి ఉద్యమంలో ఆ ప్రభుత్వాన్ని నిర్మించి గెలిచిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జరగడం అంటే దురదృష్టం అని అన్నారు.

# పోలీస్ నిర్బంధాన్ని అధిగమించి హైవేలో రాస్తారోకో నిర్వహించిన వేలాదిమంది కరేడు రైతులు

### సిపిఎం, అప్, కాంగ్రెస్ 26 మంది రైతులు అరెస్ట్

### అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

**కందుకూరు పెన్ పవర్,జూన్ 29:**

కరేడులో బలవంతపు భూసేకరణ ఆపాలని, కోరుతూ, బలవంతపు భూసేకరణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో, జాతీయ రహదారిపై దిగ్బంధనాన్ని విజయవంతం చేశారు. పోలీసులు ఈ దిగ్బంధనాన్ని విఛ్చిన్నం చేయడం కోసం వందలాదిమంది పోలీసులు భారీ ఎత్తున మోహరించారు. సిపిఎం నాయకులు, తాళ్లూరి మాల్యాద్రి, జి వెంకటేశ్వర్లు, జి వి బి కుమార్, అప్ నేత నేటి మహేశ్వరరావు, పోరాట కమిటీ నాయకులు మిరియం శ్రీనివాసులు, కాంగ్రెస్ రాష్ట్ర ఏఐసిసి సభ్యురాలు సుంకర పద్మశ్రీ, సామాజికవేత్త డాక్టర్ కే వసుంధర, పెద్దపల్లి పాలెం రైతులు మొత్తం 26 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టులకు నిరసనగా, రెండు వేలమంది, పోలీస్ యొక్క నిర్బంధాన్ని కూడా లెక్కచేయకుండా జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు. ఈ కార్యక్రమంలో 139 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కూడా ఆందోళనలో రాస్తారోకో లో పాల్గొన్నారు. పోలీసులు అత్యుత్సాహంతో, మహిళలు అని కూడా చూడకుండా, మహిళా కారుని అడ్డగించి, అద్దాలు పగలగొడతామని బెదిరించి, భయాందోళన సృష్టించి, అరెస్టు చేయడం జరిగింది. మా భూములు మేము ఇవ్వము. ఇస్తే మేము అడుక్కోవాల్సి వస్తుంది, మరోచోటకి ఇండో సోల్ కంపెనీని తరలించండి. మహిళలు వందలాదిమంది జాతీయ రహదారిపై పట్టు వదలని విక్రమార్కుడిలా భీష్మించుకుని కూర్చున్నారు. పోలీసులు అరెస్టులు చేయలేక నిస్సహాయ స్థితిలో ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం....**

కందుకూరు పోలీస్ స్టేషన్లో అక్రమంగా అరెస్ట్ చేసిన 26 మంది భూ పోరాట నాయకులను, సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ కమిటీ కార్యదర్శి మూలం రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగలి పుల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్సీ గౌస్,పి.పెంచలయ్య అరెస్ట్ అయిన వారిని పరామర్శించి వారికి సంఘీభావం తెలిపారు ఈ పోరాటానికి పూర్తి మద్దతు తెలియజేశారు. సందర్భంగా కందుకూరు సుందరయ్య భవన్లో పత్రిక విలేకరుల



సమావేశం నిర్వహించి, అక్రమ అరెస్టులను ఖండించి, బలవంతపు భూసేకరణ ఆపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రామాయపట్నం పోర్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాకుండా, చేసి, చేవూరు రైతులను నట్టేట ముంచిన ఇండోసిల్ కంపెనీ, కరేడు రైతులను నట్టేట ముంచడానికి బయలుదేరిందని, తీవ్రంగా విమర్శించారు. చేవూరులో రోడ్డు కోసం దళితుల భూములు తీసుకొని ఇప్పటికీ నష్టపరహారం చెల్లించలేదని, కరేడులో కూడా చేవూరు రైతులను ముంచినట్టే ముంచుతారని , ఇండోసోల్ కంపెనీ పై తీవ్రంగా వెచ్చరు పడింది. వెంటనే భూసేకరణప్రకటనను వెనక్కు తీసుకోవాలని, లేకుంటే రైతులు దళిత గిరిజనులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ హెచ్చరిక చేశారు. మహిళలు అని కూడా చూడకుండా, ఉలవపాడు ఎస్సై అంకమ్మరావు దురుసుగా ప్రవర్తించడాన్ని సిపిఎం తప్పు పట్టింది. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల యొక్క ఆందోళనను అర్థం చేసుకొని బలవంతంగా భూసేకరణ చేయటాన్ని ఆపాలని సిపిఎం డిమాండ్ చేసింది. పత్రికా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ గారితో పాటు, మంగలి పుల్లయ్య, జి వెంకటేశ్వర్లు, గౌస్, పి పెంచలయ్య, జివిబి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అశాంతిని కలిగిస్తే ఉపేక్షించేది లేదు

### - పాత నేరస్తులు రౌడీ షీటర్ లో కౌన్సిలింగ్





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూన్ 29**

చెడునడత కలిగిన వ్యక్తులకు ఆదివారం జిల్లా పోలీసులు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎవరైనా నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసులు శాంతి భద్రతలకు, శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించేలా అల్లర్లు, గొడవలను ప్రేరేపితం చేసి అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పలు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్నా చెడు నడత కలిగిన వ్యక్తులు,పాత నేరస్థులు, షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

# లింగసముద్రం టిడిపి నూతన మండల అధ్యక్షునిగా పూరిమిట్ల గుర్నాథం

### :ఎమ్మెల్యే ఇంటూరి కి కృతజ్ఞతలు తెలిపిన గురునాథం

### పార్టీ బలోపేతానికి కృషి –లింగసముద్రం మండల టిడిపి అధ్యక్షుడు గుర్నాథం

**కందుకూరు పెన్ పవర్, జూన్ 29**

లింగసముద్రం మండల టిడిపి నూతన అధ్యక్షులుగా పూరిమిట్ల గురునాథం శనివారం ఎన్నికయ్యారు. శనివారం కందుకూరు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన అబ్జర్వ్ మధ్య లింగసముద్రం మండల టిడిపి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పూరిమిట్ల గుర్నాథం మండల అధ్యక్షులుగా ఎంపికయ్యారు. మండల టిడిపి నాయకులు గురునాథంకు అభినందనలు తెలిపారు. అనంతరం తనకు మండల అధ్యక్ష పదవి వరించేలా చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని గురునాథం అన్నారు. మండలంలో అన్ని వర్గాలను సమన్వయం చేసుకొని పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# మహా టీవీ కార్యాలయంపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే డా”చదలవాడ

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 29**

మహా టీవీ కార్యాలయంపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే డా”చదలవాడ అరవింద బాబు. ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పత్రికా స్వేచ్ఛను అణచివేయడానికి బిఆర్ఎస్ దాడులకు దిగిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. స్వతంత్రంగా పనిచేస్తున్న మహా టీవీ మీడియా కార్యాలయంపై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్యగా ఉందన్నారు, మీడియా సంస్థలపై దాడులు చేయడం అనేది ప్రజాస్వామ్యానికే అవమానకరంగా ఉందన్నారు. ఇది ఒక్క మహా టీవీ సంస్థపై కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి అని అన్నారు. ఇటువంటి దాడులకు పాల్పడినవారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేసారు. ఇటువంటి చర్యలు మరల పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ప్రజల విశ్వాసం, నమ్మకంతోనే సుస్థిర ప్రభుత్వం, సుపరిపాలన

## జనం మనసుల్లో విషబీజాలు నాటడమే వైసీపీ ధ్యేయం: ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 29 :**

చిలకలూరిపేట: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాదిలో కూటమిప్రభుత్వం సాధించిన ప్రగతి... ప్రజలకు అందించిన సంక్షేమపథకాలు... వైసీపీ కుట్ర రాజకీయాలను సమర్థవంతంగా తిప్పికొట్టడంపై టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు. పరిశీలకులకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనడం జరిగింది. కూటమిప్రభుత్వం ఏడాదిలో ప్రజలకు అందించిన సంక్షేమం... రాష్ట్రప్రగతిని ప్రజలకు తెలియచేయాలని, ప్రత్యర్థులు పనిగట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని చంద్రబాబు సూచించారు. ప్రజల మనసుల్లో విషబీజాలు నాటడమే ధ్యేయంగా వైసీపీ చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, చేసిన మంచిని తెలియచేయాలని చంద్రబాబు స్పష్టం చేయడం జరిగింది. ప్రజల ఆకాంక్షలు, ఆలోచనలకు అనుగుణంగా పనిచేసి, వారి మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించాలని, వారు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అధినేత సూచించారు. సమర్థవంతమైన పాలన కావాలంటే స్థిరమైన ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కువకాలం కొనసాగాలని చంద్రబాబు తెలియచేశారు. త్వరలోనే ఇంటింటి ప్రచారం నిర్వహించి, నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని చంద్రబాబు స్పష్టం చేయడం జరిగింది. అధినేత ఆదేశాలు..సూచనలు గౌరవిస్తూ, ఇకపై ప్రభుత్వం.. పార్టీ బలోపేతంపై మరింత దృష్టిసారిస్తాను. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో తెలిపారు.

# అగ్నికి ఆహుతైన కుటుంబానికి కొండంత అండగా అఖండ

**మానవసేవే మాధవసేవ నినాదాన్ని పరమావధిగా ఆచరించి ఆపదలో ఉన్న వారిని ఆదుకొని కొండంత ధైర్యాన్ని మనమిచ్చే భరోసా అతనికి కొండంత ధైర్యంగా ఉంటుంది..**

**అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్..**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 29:**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాస్తూ మామిడాల ఏడుకొండలు పూరీ ఇల్లు అగ్నికి ఆహుతి అయింది.. ఈ సంగతి తెలుసుకున్న అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, ఆ కుటుంబం వివరాలు తెలుసుకొనగా వారికి ఇద్దరు ఆడ పిల్లలు వారికి పెళ్లి చేసి పంపించారని.. వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో ఆదివారం అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ అగ్నికి ఆహుతి అయిన ఏడుకొండలు గృహాన్ని సందర్శించి 10,000 ఆర్థిక సాయం అందజేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుత్మూ ఆపదలో ఉన్నావారిని ఆడుకోవటానికే ఫౌండేషన్ ని స్థాపించమని నియోజకవర్గంలో పేదవారు ఎవరైన ఆపదలలో ఉన్నవారికి ఫౌండేషన్ తలుపులు తెరిచేవుంటాయని అన్నారు... ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ఫౌండేషన్ సభ్యులు చేజర్ల సతీష్, గొర్ల ఆంజనేయులు, ఉమ్మారెడ్డి రామారావు, దివి కామేశ్వరరావు, హనుమంతరావు, నాగేశ్వరావు, పల్లప్రోలు ఆంజనేయులు, మడసాని బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతురాలికి రావెళ్ల ట్రస్ట్ ప్రోత్సాహం.





**చల్లపల్లి, (పెన్ పవర్) జూన్, 29:**

ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పేద విద్యార్థినికి రావెళ్ల కృ ష్ణసేవాసమితి చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ ప్రోత్సాహక సహాయాన్ని అందించారు. చల్లపల్లికి చెందిన బైక్ మెకానిక్ భాషా కుమార్తె సయ్యద్ సనా ఫాతిమా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి 571 మార్కులతో ఉత్తీర్ణత సాధిం చింది. ఇంటర్మీడియట్ లో ఫ్రీ సీటును సాధించింది. పేద కుటుంబం కావటంతో ప్రతిభావంతురాలికి ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్ధేశ్యంతో రావెళ్ల ట్రస్ట్ ద్వారా ఉదయ్ కుమార్ రూ.7వేలు విలువైన సైకిల్ ను, రెండువేల విలువైన పుస్తకాలను వితరణగా అందచేయగా, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని కుమారుడు సన్నీ యూనిఫాంను అందచేశారు. ఉన్నత చదువుల్లోనూ మరింతగా రాణించాలని విద్యార్థినిని అభినందించారు.

# మానవత్వానికి ప్రతీకగా నిలిచిన మానవత స్వచ్ఛంద సంస్థ, కమిషనర్ ,పులి శ్రీనివాసులు





**పెన్ పవర్, గుంటూరు, జూన్. 29.**

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గత మూడు సంవత్సరాలుగా గుంటూరులో బహుముఖ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలిచిందని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గుంటూరులోని బాలాజీ కళ్యాణ మండపంలో జరిగిన మానవత 3వ వార్షికోత్సవ కార్యక్రమానికి పులి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గుంటూరు నగరంలో 5 లక్షల మొక్కలను నాటి హరిత గుంటూరుగా మార్చాలనే సంకల్పంలో మానవత భాగస్వామ్యం కావాలని కోరారు. మానవత లాంటి స్వచ్ఛంద సంస్థలను కలుపుకుని గుంటూరు నగరాన్ని పరిశుభ్రమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మానవ సంబంధాల విశిష్టతను తెలిపే రవీంద్రనాథ్ ఠాగూర్ వ్రాసిన కవితను చదివి వినిపించారు. మానవత రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు ప్రసంగిస్తూ 2004లో 108 మంది సభ్యులతో ప్రారంభమైన మానవత నేడు 132 శాఖలకు విస్తరించి, 80 వేల సభ్యులతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం గొప్ప పరిణామమన్నారు. వార్షిక సభ్యత్వం 600 రూపాయలు చెల్లించి మానవతలో సభ్యులుగా చేరి సమాజ శ్రేయస్సుకు మరింత తోడ్పాటును అందించాలని కోరారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ 1990వ దశాబ్దంలో అక్షరాస్యత ఉద్యమంలో ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు సమిష్టిగా కృషి చేయడం వలన ఆ దశాబ్దంలో 17 శాతం అక్షరాస్యత పెరిగిందని, నేడు ఈ ప్రయోగాన్ని పునరావృతం చేసి అక్షరాస్యతలో 32వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అక్షరాంధ్రప్రదేశ్ గా మార్చాలన్నారు. మానవత లాంటి పలు సంస్థలు గుంటూరు నగరంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని, వీటన్నింటిని కలుపుకుని గుంటూరులోని పేద ప్రజల అభివృద్ధికి కృషి చేయా లన్నారు. గుంటూరు నగర కమిషనర్ నగరంలోని సమస్యలను ఎత్తి చూపడానికి, పరిష్కరించడానికి తోడ్పడే వాట్సాప్ గ్రూప్ ను రూపొందించి ,సక్రమంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మానవత చైర్మన్ పావులూరి రమేష్ ప్రసంగిస్తూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో గుంటూరు, తెనాలి, పొన్నూరు, బాపట్ల లో మానవత శాఖలు ఏర్పడి పనిచేస్తున్నాయని, త్వరలో మరో 5 పట్టణాలలో మానవత శాఖలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సర్వసభ్య సమావేశం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షునిగా డాబబ కోట శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలిగా డాబబ పి. కల్పన, కార్యదర్శిగా కె. సతీష్ బాబు, కోశాధికారిగా టీ. వి. సాయిరాం, సంయుక్త కార్యదర్శిగా కర్నాటి ఆనంద్ లను ఎన్నుకొని వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మానవత పూర్వ అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీనివాసరావు, మెడికల్ విభాగ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి, విద్యా విభాగ చైర్మన్ డాబబ ఎన్. అరవింద్, అవయవ దాన చైర్మన్ టి. సుందర రామయ్య, డైరెక్టర్లు ఉప్పల సాంబశివరావు, బి. ఎన్. మిత్ర, ఎన్. సాంబశివరావు, విమల కుమారి, వర్రె సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక.. కమిషనర్ పులి శ్రీనివాసులు..



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 29.**

గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి సోమవారం ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ఉన్నందున జిఎంసి పార్కింగ్ దగ్గరలోని జనన మరణ నమోదు విభాగం ఎదురు మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు.

# గుంటూరులో భారీగా,గౌడ మహాజన సమావేశం.. సి.వెంకటేశ్వరరావు ఈ.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 29.**

గుంటూరు నెహ్రూ నగర్ లో గల 12వ లైన్ లో ఉన్నటువంటి పామర్తి వారి కళ్యాణ మండపంలో ఈ యొక్క గౌడ మహాజన సమావేశం ఏర్పాటు చేసిన మా సంఘం మన అందరికీ తెలిసిన విషయాలు అయినా ఈ భారత దేశ సామాజిక పరిస్థితులు ఆధారంగా ఏర్పడినటువంటి గీత కులము గా ఏర్పడియున్న మేము వ్యవహారిక పరిస్థితుల ప్రాంతంలో ప్రాతిపదిక ద్వారా మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్లో ఈ గీత కులమును గౌడ, శెట్టిబలిజ, ఈడిగా, శ్రీశైయన,యాత అనే వివిధ పేర్లతో ప్రాంతాలవారీగా ఈ యొక్క గీత కులమును పిలవడం మరియు వ్యవహరించడం జరుగుతున్నది.

మన అందరికీ తెలుసు ఒక సమాజంలో ఒక వ్యక్తి అభివృద్ధి చెందాలంటే ముందుగా అతని యొక్క కుటుంబంతో ఈ ఆలోచన ప్రారంభమై సంఘము ఏర్పడిన ఈ సంఘములో సామాజిక సాంస్కృతిక, ఆర్థికంగా స్థిరపడుటకు అదేవిధంగా మన రాజ్య నిర్మాణంలో ఉన్నట్లు రాజకీయ వ్యవస్థలో కూడా మేము రాజకీయంగా కూడా ఎదగవలసి అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉంది.

దానిలో భాగంగా అనే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి గీత కులమైనటువంటి గౌడ,శెట్టిబలిజ, ఈడిగా,శ్రీశైయన,యాత కులములలో మేము అందరము కూడా ఈ యొక్క రాష్ట్రంలో ఒక తాటిపై ఐక్యంగా ముందుకు వెళ్లాలని ఉద్దేశముతో ఈ సమావేశము ఏర్పాటు చేసుకున్నాము. ఇప్పటికే మా కులము వివిధ సంఘాలుగా ఏర్పడి ఉన్నాయి. అయితే మా ఈ గీత కులము అన్నీ ఒక తాటిపైకి వచ్చేదానికీ మేము సాంస్కృతికంగా సామాజికంగా మరి అలాగే ఆర్థికంగా రాజకీయపరంగా అభివృద్ధి చెందడం కోసం మేము ఈ యొక్క రాష్ట్రంలో ఉన్న పరిపాలన వ్యవస్థగా ఉన్న గ్రామస్థాయి మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయి మరి అక్కడ నుండి జిల్లా స్థాయిలవారీగా ముందుకు కొన్ని కమిటీలను ఏర్పాటు చేసుకొని ఆ యొక్క జిల్లా కమిటీల నుండి రాష్ట్రస్థాయిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేసుకొని ఆ ఎగ్జిక్యూటివ్ కమిటీ నుండి రాష్ట్రస్థాయి గవర్నింగ్ బాడీ అయిన రాష్ట్రస్థాయి ప్రెసిడెంట్ మరియు సెక్రెటరీ మరియు వైస్ ప్రెసిడెంట్ జాయింట్ సెక్రెటరీ ట్రెజరర్ తదితర పదవులు మా ఈ సమస్త కు ఎన్నికలు జరుపుకునే విషయాలను పై చర్చించుకుని నిమిత్తం గుంటూరు నెహ్రూ నగర్ 12వ లైన్ పామర్తి కళ్యాణమండపంలో సమావేశం పెద్దలు చలపతి వెంకటేశ్వరరావు మరియు ఈడే. అశోక్ కుమార్ వారి ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పడినది. ఈ సమావేశం ద్వారా పైన పేర్కొన్న పద్ధతిలో సంఘం నిర్మాణం చేసుకొనుటకు సంఘం నామకరణము చట్ట ప్రకారం రాసుకొనుట రిజిస్ట్రేషన్ గురించి చర్చించుకొనుట కొరకు ఈ సంఘ సమావేశ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పెద్దలు ఈడే అశోక్ కుమార్ గౌడ్ రిటైర్డ్ డిఎస్పి, చాలపాటి వెంకటేశ్వరరావు ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్, తులసి రామ్ తిరుపతి, డి కుమారస్వామి చిత్తూరు, ఎల్ అప్పారావు రాష్ట్ర అధ్యక్షులు శ్రీసైన, జి బాబ్జి శెట్టిబలిజ, గోపాల్ ఈడిగ, పట్టా రాంబాబు కాకినాడ, ఎం శ్రీహరి రాణి ఎక్స్ ఎంపీపీ, చిట్టి బొమ్మల కిషోర్ తెనాలి, అంగటి రాము యాత,దాసరి ప్రసాద్ రావులపాలెం, రావుల.మని గుంటూరు, కాటూరి వంశీ గుంటూరు, పారిశ రంగనాథ్, దొంత సురేష్ గుంటూరు, అద్దంకి వేణుగోపాలరావు, రామకృష్ణ రావులపాలెం, రామ్ శంకర్ ఏలూరు డిస్టిక్, మరియు అనేక ప్రముఖులు తదితరులు పాల్గొనడం జరిగినది.





